ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం 28 నవంబర్ 2024 , పేజీలు 08


# విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలి



- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

2 లో

## ఉద్యమ స్ఫూర్తితో ప్రజల పక్షాన నిలబడదాం




- మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు


**ఆసిఫాబాద్ ప్రతినిది 27 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ఉద్యమస్ఫూర్తితో ప్రజల పక్షాన నిలబడదామని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు టిఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. బుధవారం ఎమ్మెల్యే కోవలక్ష్మి అధ్యక్షతన తన నివాసంలో ఈనెల 29న నిర్వహించే దీక్ష దివాస్ సన్నాహక సమావేశానికి జిల్లాలోని ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నారదాసు లక్ష్మణరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001లో మలిదశ ఉద్యమ ంలో కేసీఆర్ ఎంతో కీలకంగా పాల్గొని ఉద్యమాలు చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో ఉద్యమ స్ఫూర్తి తగిలించకపోవడంతో 2009లో కెసిఆర్ సాహసపేతమైన నిర్ణయం తీసుకొని ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చిడో అన్న నినాదంతో ఉద్యమాన్ని ఉవ్వెత్తిన రగిలించి ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపి ప్రతి గొంతుక తెలంగాణ నినాదంతో పోరాటం చేసేలా చేయడం జరిగిందన్నారు. సాధించిన తెలంగాణలో 10 సంవత్సరాలు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్లిన కేసీఆర్ ఈ పది నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని పేర్కొన్నారు. మిగితా…2లో

## అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందజేత



- జిల్లా ప్రజలు రహదారి నిర్మాణానికి సహకరించాలి
- జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగింది
- మొదటి జాబితాలో వరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు,బ్యాంక్ పాస్ పుస్తకాలతో నుంచిర్యాల రాజస్వ ముండల అధికారి కార్యాలయంలో సంప్రదించాలి
- భూమిలో పట్టాదారు, కబ్జాదారు ఇద్దరు ఉన్నట్లయితే వారి ఇరువురి సమ్మతితో ఒకరికి పరిహారం చెల్లించడం జరుగుతుంది
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల–వరంగల్ -ఖమ్మం - విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు వోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం కొమ్మిపూర్లో కొనసాగుతున్న జాతీయ రహదారి 163జి పనులను పరిశీలించిన అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులతో మాట్లాడారు. జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భాగంగా 334 కిలోమీటర్ల మేర ఉంటుందని, జిల్లా ప్రజలు రహదారి నిర్మాణానికి సహకరించాలని తెలిపారు. రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, అర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మొదటి జాబితాలో వరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు,బ్యాంక్ పాస్ పుస్తకాలతో నుంచిర్యాల రాజస్వ ముండల అధికారి కార్యాలయంలో సంప్రదించినట్లయితే. రికార్డులు పరిశీలింది సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని వరిహారం వెల్లించడం జరుగుతుందని తెలిపారు. భూమిలో పట్టాదారు, కబ్జాదారు ఇద్దరు ఉన్నట్లయితే వారి ఇరువురి సమ్మతితో ఒకరికి పరిహారం చెల్లించడం జరుగుతుందని, ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అట్టి పరిహారం సొమ్మును కోర్టులో జను చేయడం. జరుగుతుందని తెలిపారు. భూములలో చెట్లు, బోర్లు, పైపులు ఉన్నట్లయితే సంబంధిత ఫొటోలు తీసుకొని ప్రక్క భూమి రైతు వద్ద సంతరం తీసుకొని తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని,నిర్దేశితధరల ప్రకారంపరిహారం చెల్లించడం.జరుగుతుందని, నష్టపోయిన వారు అలస్యం చేయకుండా పరిహారం కొరకు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. తరువాయి2లో

## దిలావార్ పూర్ మండలంలో ఇథనాల్ ఫ్యాక్టరీకి సంబంధించి గ్రామస్తులతో చర్చలు జరిపిన జిల్లా కలెక్టర్

**నిర్మల్ నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా దిలావార్ పూర్ మండలంలో ఇథనాల్ ఫ్యాక్టరీకి సంబంధించి గ్రామస్తులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చర్చలు జరపడం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి ప్రభుత్వానికి నివేదించి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఫ్యాక్టరీ పనులు నిలిపివేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.దిలావార్ పూర్ మండలంలోని ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను నిలిపివేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలెవరు అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు. అసత్య వార్తలు, పుకార్లు ప్రచారం చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రకటనలో



హెచ్చరించారు.

## బాల్య వివాహాలు రూపుమాపాలి

- జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్

**లక్షెటిపేట,నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

బాల్య వివాహాలు రూపుమపాలని, బాల్య వివాహ నిరోధక చట్టం పై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని తెలంగాణ సోషవెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ మారుతున్న సమాజంతో పాటు మనము మారాలన్నారు. క్రమశిక్షణ,




పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలను అందుకోవాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడికొప్పుల కిరణ్, న్యాయవాదులు, సత్యనారాయణ, రాజేశ్వర్, రాజేశ్వర్ రావు, సురేందర్, శ్రీధర్, రవికుమార్, పద్మ, సుమన్ చక్రవర్తి, శివశంకర్, గణేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందజేత - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి..**

అనంతరం మండలంలోని షెట్పల్లి గంగిపెల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిలించించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలకు వ్యవసాయ విస్తరణాధికారులను కేటాయించాలని, సన్నరకం దాన్యాన్ని వ్యవసాయ విస్తరణాధికారులు గుర్తించి ధృవపత్రం జారీ





చేయాలని తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు,సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని,కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్లో నమోదు నేయాలని,సంబంధిత రైతుల ఖాతాలలో త్వరితగతిన నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో 17 శాతం కంటే తక్కువగా తేమ శాతం ఉండాలని, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో దాన్యం క్లీనర్లను ఉంచడం జరిగిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తూకం తేమ యంత్రాలు,త్రాగునీరు,నీడ, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని,కొనుగోలు సమయంలో సంబంధిత రైతులకు రశీదు జారీ చేయాలని తెలిపారు.మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర పాఠశాల, కళాశాలతో పాటు కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మికంగా సందర్శించి వంట శాల, గదులు, ఆహార విల్వలు, రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని బందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన సామాగ్రిని వినియోగించాలని, వంట చేసే సమయంలో వంట చేసే వారు చేతికి, తలకు గ్లాసు భరించాలని, భద్రతా నిబంధనలు పాటించాలని తెలిపారు. వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, కార్యవరణ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం మంచిర్యాల పట్టణంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఆర్.డి.కె. శ్రీనివాస్‌తో కలిసి జాతీయ రహదారి 1630 నిర్మాణంలో భూములు కోల్పోయిన బాధితులకు చెందిన వేదిహారం వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జైపూర్ తహశిల్దార్ వనజారెడ్డి, ఎస్.ఐ. నాగరాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిది 27 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా బాలికల పాఠశాల ఆకస్మికంగా సందర్శించి వంటశాల, గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, సామాగ్రి నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, వంట చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యత గల సరుకులను వినియోగించాలని తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలలో భోజన వసతి సదుపాయాలు మెరుగ్గా ఉండేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం, కలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడా పాఠశాల హ్యాండ్ బాల్, అథ్లెటిక్స్ విద్యార్థులను అభినందించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో మంచి నైపుణ్యంతో ఆడి ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తిని చాటాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తాను స్వతహాగా హ్యాండ్ బాల్ క్రీడాకారుడిని విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో రాణించి ఉన్నత స్థాయిలో నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రమాదేవి, ఎ. టి. డి. ఓ. చిరంజీవి, ప్రధానోపాధ్యాయులు జంగు, గిరిజన ఆశ్రమ పాఠశాలల క్రీడాధికారి మీనారెడ్డి, వార్డెన్ సాయిబాబా, క్రీడా పాఠశాల కోచ్ లు అరవింద్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తితో ప్రజల పక్షాన నిలబడదాం - మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు

**మొదటి పేజీ తరువాయి..**

ఎమ్మెల్యే కోవా లక్ష్మీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లో తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త ముందుండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ప్రజలే బహిరంగంగా చర్చించుకుంటున్న సందర్భం వచ్చిందన్నారు. అదిలాబాద్ మాజీ జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ మాట్లాడుతూ దోకా బాజీ హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కి ఇచ్చిన హామీలలో ఉచిత బస్సు సౌకర్యం ఏది కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు. దొక్కా బాజీ కాంగ్రెస్కు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సింగల్ విండో చైర్మన్లు అలీబిన్ అహ్మద్, సంజీవ్ ,మాజీ జడ్పీటిసిలు అజయ్ కుమార్ దూర్వదాబాయి, మాజీ ఎంపీపీ సౌందర్య ,నాయకులు అన్సార్, రవి ,సాజిద్ ,రవీందర్, యూనుస్ ,కలాం ,హకీమ్ తదితరులున్నారు.

## మామడ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి - విద్యార్థులు ఇష్టపడి చదవాలి

**నిర్మల్ నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా విద్యాశాఖాధికారి రామారావు బుధవారం మామడ ఉన్నత పాఠశాలను సందర్శించి, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు ప్రతీ రోజు ప్రత్యేక తరగతులకు మరియు పాఠశాలకు హాజరు కావాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల బోధనలు విని, విషయాలను అవగాహన చేసుకోవాలన్నారు.భోధనాంశాలను కష్టపడి కాకుండా, ఇష్టపడి చదవాలన్నారు.చక్కని అలవాట్లు కలిగి, మంచి భోజనం చేసి, ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు.తరువాత పాఠశాల పరిసరాలు, మధ్యాహ్న భోజనం తయారుచేసే పరిసరాలు, వంట సిబ్బంది, త్రాగునీరు మొదలగు అంశాలు పరిశీలించారు. విద్యార్థులు అందరూ ప్రత్యేక తరగతులకు హాజరు అయ్యేలా చూడాలని, క్లాస్ తీసుకొనే ఉపాధ్యాయులు షెడ్యూల్ ప్రకారం మరియు సమయానుసారం క్లాస్ నిర్వహించాలని, వీటిని క్రమం తప్పకుండా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేయాలని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు సూచించారు.



## మంచిర్యాల జిల్లా ట్రాస్మా అధ్యక్షునిగా తవక్కల్ విద్యా సంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్

**రామకృష్ణాపూర్, నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్.**


మంచిర్యాల జిల్లాలోని ఆర్ ఆర్ ఫంక్షన్ హల్ లో రాష్ట్ర ట్రాస్మా బాడీ సమక్షంలో మంచిర్యాల జిల్లా ట్రాస్మా జనరల్ బాడీ సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తవక్కల్ విద్యా సంస్థల చైర్మెన్ అబ్దుల్ అజీజ్ ని వరుసగా రెండవ సారి మంచిర్యాల జిల్లా ట్రాస్మా అధ్యక్షునిగా ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల మిత్రులు ఎదుర్కొంటున్న సమస్యలను ముందుండి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ , కరీంనగర్, నిజామాబాద్ టీచర్ ఎం.ఎల్.సి గా పోటీ చేస్తున్న మానేరు విద్యా సంస్థల చైర్మన్ ఆనంతరెడ్డి, సేమ్స్ ఒలింపియాడ్ ఇంచార్జి రామచంద్రారెడ్డి, ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్రపాణి, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లయ్య పాల్గొన్నారు.



## శిశు మందిర్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి రామారావు

**భైంసా టౌన్,నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ సుభద్ర నిలయం పులేనగర్ పాఠశాలలోని 10 వ తరగతి విద్యార్థులకు నిర్మల్ జిల్లా విద్యాధికారి రామారావు మాట్లాడుతూ సమయాన్ని వృధా చేయకుండా చదువుకోవాలని,అందరూ విద్యార్థులు కలిసి ఒకరి అనుమానాలు ఒకరు నివృత్తి చేసుకోవాలని,ప్రతి సబ్జెక్టు పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యార్థులకు మార్గదర్శనం చేయడం జరిగింది.అనంతరం డీఈఓను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సుభాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దేవేందర్,పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు జిలకరి రాజేశ్వర్,మంతెన వెంకటేష్, వందన,అకాడమిక్ ఇంచార్జి సట్ల పోతన్న,ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



## ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలి

**- టిఎస్ యుటిఎఫ్ డిమాండ్**

**తలమడుగు, నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రాథమిక విద్యను బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏ. స్వామి ప్రభుత్వాన్ని కోరారు. టీఎస్ యుటిఎఫ్ తలమడుగు మండల



మహాసభ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధనేతర పనుల వల్ల ప్రాథమిక విద్య పూర్తిగా వెనుకబాటుకు గురవుతోందని, గత 15 రోజుల నుంచి సర్వే పేరున ఒక పూట మాత్రమే బడిలో నడవగా, సర్వే పూర్తయిన అనంతరం ఆన్లైన్ పేరిట మరో 15 రోజులు సమయం తీసుకోవడం వల్ల ప్రాథమిక విద్య పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతోందని, కుల గణన ఆన్లైన్ ప్రక్రియకు ప్రణాళిక శాఖ ద్వారా ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకొని,ప్రాథమిక ఉపాధ్యాయులందరినీ పూర్తి కాలం బోధనకు అంకితం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అతను డిమాండ్ చేశారు. ఎక్కువ పని దినాలతో నడిచే నవంబర్ నెలలోనే సర్వేల పేరిట ఆన్లైన్ ప్రక్రియ పేరిట ప్రాథమిక ఉపాధ్యాయులను బోధనకు దూరం చేయడం విచారకరమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రాథమిక పాఠశాలలు పూర్తికాలం నడిచే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విఅశోక్ జిల్లా ఉపాధ్యక్షులు సూర్యకుమార్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ తలమడుగు మండల బాధ్యులు శంకర్,గంగాధర్, గణేష్, అశోక్,ఒ.అశోక్,సురేష్,విజయ్,రవీందర్,భీమ్రావు నాగేశ్వర్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త

**-సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి**

**మంచిర్యాల టౌన్,నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల జిల్లా కేంద్రం లోని కాలేజీ రోడ్ లో ఒక ప్రయివేట్ కళాశాలలో రామగుండం కమిషనరేట్ సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత జీవనవిధానంలో సెల్ ఫోన్ వినియోగం చాలా పెరిగిపోయిందని అన్నారు.ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో, సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్,పాన్ కార్డ్,ఆధార్ కార్డు,పెన్షన్ పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా సెల్ ఫోన్ అవసరం ఉంటుందని అన్నారు.సోషల్ మీడియాలో కూడా జిమెయిల్,ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి అదేవిధంగా కొత్తగా పెళ్లి కార్డ్స్ ఏపీకె ఫైల్స్,డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.సైబర్ నేరాల పట్ల,ర్యాగింగ్,సైబర్ క్రైమ్,మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత,విద్యార్థులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు.యువత ఇంటర్నెట్ ను మంచికి ఉపయోగించుకోవాలి,ఇంకా పరిమితికి మించి వాడకూడదని,సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులనుకాజేస్తున్నారని అన్నారు.ముఖ్యంగా విద్యార్థి,విద్యార్థినులకు సూచించేదేమిటంటే మీ సెల్లోని ప్రొఫైల్లో ఫోటోస్,డీపీలు ఇంకా మీ వ్యక్తిగత సమాచారం ఎవరికి చెప్పద్దు.పొరపాటున ఏదైనా సైబర్ నేరం జరిగిన వెంటనే 1930కి కాల్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం ,సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ ఆట్టేము శంకర్, వెంకటేష్ ,కుమార్,మహిళా కానిస్టేబుల్ మౌనిక,విద్యార్థులు పాల్గొన్నారు.



## శైలజ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**- డీఎస్ఓ జిల్లా అధ్యక్షులు వాగ్మారే సంబాజి**

**జైనూర్ ,నవంబర్ 27 ,సూర్య మేజర్ న్యూస్** వాంకిడి గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో గత నెల ఫుడ్ పాయిజన్ జరిగి చాలామంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు. గత నెల ఇందులో శైలజ అనే విద్యార్థి 25 రోజులపాటు




హైదరాబాద్ లో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందింది విద్యార్థిని మృతికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాందే బాధ్యత అని ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ డీఎస్ఓ జిల్లా అధ్యక్షులు జైనూర్ మండలంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో బాలికల విద్యార్థులతో నిరాశన తెలిపి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లా గిరిజన అధికారులు నిర్లక్ష్యం వల్లే విద్యార్థిని చనిపోయిందని విద్యార్థిని కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం 50 లక్షల ఎక్స్ క్రియ చెల్లించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంఇవ్వాలి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ డీఎస్ఓ రాష్ట్ర నాయకులు కూటికెల శంకర్. విద్యార్థులు ఆత్రం రాజు.మాదవి శ్రీలత. మమతా. కవిత.ఆత్రం లావణ్య.సోయం నీల.కవిత.తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం

**జన్నారం, నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జన్నారం మండలానికి చెందిన రాజ్యాంగ పరిరక్షకుడు అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత బోర్లకుంట ప్రభుదాస్ ను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం సిబ్బంది ఎస్.కె మాజీద్, అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షులు సిటిమల భరత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలో వారం రోజులపాటు



రాజ్యాంగ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మామిడిపల్లి ఇందయ్య, స్నేహ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు దుమళ్ళ రమేష్, స్నేహ యూత్ సభ్యులు దుమాల్ల ప్రవీణ్, బచ్చల శివ, రాహుల్, రాజనర్సు, ఐలవెని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శైలజ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని

**- వేమనపల్లి ఎమ్మార్వోకు వినతి పత్రం అందించిన మాలి సంఘం నాయకులు**

**వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్** శైలజ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్వో కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాంకిడి మండలంలోని దాబా గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలు చదువుతున్న శైలజ గత నెల 30వ తేదీన ఫుడ్ పాయిజన్ కారణంగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిన శైలజ కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేజీయ ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఐదేకురాల భూమి ,ఇందిరమ్మ ఇల్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముర్ల రమేష్ ఆదే శంకర్ మొర్లమండి నిక్కురు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

**వివిధ పంటలలో సూక్ష్మ పోషకాల**

## వాడకం పై రైతులకు అవగాహన

**- జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్**

**సోన్, నవంబర్ 27 సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని సిద్దులకుంట గ్రామంలో బుధవారం ఎరిస్ కంపెనీ ఫౌండేషన్ డే సందర్భంగా రైతులకు వివిధ పంటలలో



సూక్ష్మ పోషకాల వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఏ డి ఏ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డి ఏ ఓ అంజి ప్రసాద్ మాట్లాడుతూ రైతులు అధికంగా రసాయన ఎరువులు ఉపయోగించకుండా, సూక్ష్మ పోషకాలు గల ఎరువులను పంటలలో వాడాలని సూచించారు. అధిక నత్రజని వాడకాన్ని తగ్గించాలని సూచించారు. అలాగే ఎరిస్ కంపెనీ ప్రతినిధులు రైతులకు వివిధ పంటలలో వాడే సూక్ష్మ పోషకాల గురించి ఎరువుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ భాస్కర్, మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, ఏఈవోలు అశోక్ కుమార్, అంబాజీ, ప్రగతి, ఉమామహేశ్వరి, కంపెనీ ప్రతినిధులు రామకృష్ణ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**ఉట్నూర్ నవంబరు 27 సూర్య మేజర్ న్యూస్** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్ళ, గురుకులాల వసతి గృహాలలో విద్యార్థులు మరణిస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ జంగుదేవ్ అన్నారు. బుధవారము ఆయన ఉట్నూర్లో మాట్లాడుతు.. రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ హాస్టళ్ళల్లో నెలకొన్న దుస్థితిని విద్యార్థి శైలజ మరణం తెలియపరుస్తున్నది. రాష్ట్రంలో పాలకులతో పాటు అధికారులు కూడా మొద్దు నిద్ర వహిస్తున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవాల పేరుతో ఆర్భాటం మానుకొని విద్యార్థుల ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టాలని చనిపోయిన విద్యార్థి శైలజ కుటుంబానికి 15 లక్షల ఎక్స్ గ్రేషియాతో పాటు ప్రభుత్వ ఉద్యోగం



ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఆదివాసీ విద్యార్థుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వాంకిడిలో సంపూర్ణ బంద్

**వాంకిడి, నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని చౌదరి శైలజ మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని అలాగే బాధిక కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలనే పలు డిమాండ్లతో విద్యార్థి సంఘాల నాయకులు, మాలి సంఘం నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలో సంపూర్ణ బంద్ పాటించారు. మాలి సంఘం నాయకులు ఉదయం నుంచే తిరుగుతూ విద్యా సంస్థలతో పాటు, దుకాణ, వ్యాపార సముదాయాలు బంద్ చేయించారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ఇందిరమ్మ ఇల్లుతో పాటు ఎక్స్ గ్రేషియా రూ.50 లక్షలు. ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాలి సంక్షేమ సంఘం నాయకులు జ్యోతిబా పూలే విగ్రహం వద్ద మౌనం పాటించి శైలజ మృతికి సంతాపం తెలిపారు.



సూర్య

గురువారం 28 నవంబర్ 2024

## రోగులకు పండ్లు పంపిణీ

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, దివంగత బిఆర్ఎస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి మహమూద్ 4వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్



ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండి అహ్మద్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో ఎండి మహమూద్ ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ స్థాపించారన్నారు. ఎంఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎండి మహమూద్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ అన్సార్,నాయకులు జాకీర్ హుస్సేన్,సుధాకర్,ముజాహిద్,ఎండి ఇమ్రాన్ గౌస్ ఖాన్, ఖలీల్ , మతిన్, శ్రీను,మున్ను తదితరులు పాల్గొన్నారు.

### సోనాల గ్రామంలో

## ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

**బోథ్, నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

ప్లాస్టిక్‌ను నిర్మూలించాలంటూ ఆదిలాబాద్ జిల్లా సోనాల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టారు.ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే



అనర్థాలను ప్రజలకు వివరించేందుకు చేపట్టిన ర్యాలీని పాఠశాల ఉపాధ్యాయులు ప్రారంభించారు.విద్యార్థులు ప్లకార్డులు చేత బట్టుకొని పాఠశాల నుంచి పాత బస్టాండ్, అంగడి బజార్, స్థానిక చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు... చౌరస్తా వద్ద నృత్యం చేస్తూ ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయాలకు నిధుల విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

### - బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్

**బోథ్, నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా పలు ఆలయాలకు 1.65 కోట్ల రూపాయల అనుమతులు లభించాయని త్వరలోనే మరిన్ని దేవాలయాలకు నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందని బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ పేర్కొన్నారు.బోథ్ మండలం లోని పలు ఆదివాసి గ్రామాలు నేరేడుపల్లి, పరుపులపల్లి, కొత్తపల్లి, నేరేడిగొండా మండలంలోని లింగట్ల గోండుగుడా హనుమాన్ మందిరాలకు, బోథ్ సాయి నగర్ కాలనీ జగదాంబ దేవి సంత్ సేవాలాల్ మందిరాలకు నిధులు విడుదల అయ్యాయని త్వరలోనే టెండర్లు పిలిచి ఆలయ నిర్మాణాలకు పనులు ప్రారంభించాలని దేవాదాయ శాఖ మల్టీజోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కనకదుర్గ ప్రసాద్ ని కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కొమరం కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



### బాల్య వివాహాల నిర్మూలన,

## సైబర్ క్రైమ్ పై అవగాహనా

### -ముఖ్య అతిథిగా పాల్గొన్న సైబర్ క్రైమ్ డిఎస్పీ హసీబుల్లాఖాన్,తలమడుగు ఎస్ఐ అంజమ్మ




**తలమడుగు నవంబర్ 27 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని బరంపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం సూర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ సైబర్ క్రైమ్ డిఎస్పీ హసీబుల్లాఖాన్,తలమడుగు ఎస్ఐ అంజమ్మ,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం తలమడుగు ఎస్ఐ అంజమ్మ మాట్లాడుతూ. బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. అనంతరం ఆదిలాబాద్ సైబర్ క్రైమ్ డిఎస్పీ హసీబుల్లాఖాన్ మాట్లాడుతు.బ్యాంకింగ్ పాస్‌వర్డ్,ఫోన్ బ్యాంకింగ్ పిన్,కార్డ్ నంబర్‌ను ఎవరితోనూ పంచుకోవద్దని,అలాగే, సులభమైన పాస్‌వర్డ్, పాస్‌వర్డ్ రికవరీ సెట్టింగ్‌లలో సులభంగా సమాధానం ఇవ్వగల ప్రశ్నలను చేర్చవద్దన్నారు. ఎవరైనా సైబర్ క్రైమ్‌కు పాల్పడితే,వెంటనే సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1903కు ఫిర్యాదు చేయాలని సూచించారు.అనంతరం సూర్ స్వచ్ఛంద సంస్థ మండల కోర్డినేటర్ సంపత్ కిరణ్ మాట్లాడుతూ 2030 వరకు భారత దేశంలో బాల్య వివాహాలను నియంత్రించాలనే ఉద్దేశ్యం తో సూర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ రోజు ఢిల్లీ లో బాల్య వివాహ రహిత భారత దేశం అనే కార్యక్రమం లాంచ్ చెయ్యడం జరిగిందని అందులో భాగంగానే ఈ రోజు పాఠశాలలో కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రత్యూష, గ్రామ పెద్దలు కేదారేశ్వర్ రెడ్డి, సైబర్ క్రైమ్ టీం సభ్యులు రియాజ్,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

### - ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాంప్రసాద్

**జన్నారం, నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని దీంతో విద్యార్థులు రకరకాల ఇబ్బందులకు గురవుతున్నారని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నీరటి రాంప్రసాద్ ఆరోపించారు. బుధవారం జన్నారం మండల కేంద్రంలో గల రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాలలో జరిగిన సమావేశంలో రాంప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి



నుండి విద్యార్థులు స్కాలర్షిప్‌లు విడుదల కాక అవస్థలు పడుతుంటే, మరోపక్క సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులు ఫుడ్ సరిగా లేక ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు పరచకుండా కల్లబొల్లి మాటలతో కాలం వెళ్ళదీస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎన్ఎస్ఎఫ్ నాయకులు రవి, నగేష్, రాకేష్, వాసు, సాయి, మహేష్, రంజిత్, రవి తదితరులు ఉన్నారు.

### ఆశ్రమ పాఠశాలను

## సందర్శించిన మండలాధికారులు

**జన్నారం, నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలో గల గిరిజన హాస్టల్ ఉన్నత పాఠశాలను బుధవారం మండలాధికారులు సందర్శించారు.



పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి పచ్చదనం పరిశుభ్రతపై ఆరా తీశారు. అదేవిధంగా వంటగదిని సందర్శించి భోజనం , కూరలను పరిశీలించారు. ఆ సమయంలో వార్డెన్ శాంత గురించి అధికారులు వాకబ్ చేయగా ఈరోజు రాలేదని విద్యార్థులు తెలిపారు. భోజనం సరిగా పెడుతున్నారా లేదా అని అధికారులు విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. సందర్శించిన వారిలో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో శశికళ, ఇన్చార్జ్ ఎంపీవో జలంధర్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజులు ఉన్నారు.

## జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని ఆత్మహత్య

**జన్నారం, నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం మొర్రిగూడ గ్రామ సమీపంలో గల శిథిలావస్థకు చేరుకున్న గెస్ట్ హౌస్ సమీపంలో ఉన్న గేటుకు మంగళవారం రాత్రి జీవితం పై విరక్తి చెంది బీహార్ కు చెందిన సింటూ కుమార్ (22) అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు స్థానిక ఎస్సై రాజవర్ధన్ బుధవారం తెలిపారు. ఇతను మద్యానికి అలవాటు పడి కూలి పని చేయడం ఇష్టం లేదని మృతిని అన్న కమల్ పాస్వన్ కు ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు చెప్పి గేట్ కు టవల్తో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు. అతని అన్న కమల్ పాస్వన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజవర్ధన్ తెలిపారు.

# గుడుంబాస్థావరాలపై

## నీల్వాయి,టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి

## - 4000 లీటర్ల బెల్లం పాకం ధ్వంసం

## - 5 లీటర్ల గుడుంబా సీజ్

**వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్**

గుడుంబా స్థలాలపై పోలీసుల దాడులు జరిపి 22 డ్రమ్ము లలో గల సుమారు నాలుగు వేల లీటర్ల బెల్లం పానకం, గుడుంబా తయారీకి ఉపయోగించే వస్తువులు మరియు ముడి సరుకుల ధ్వంసం చేసారు.రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఎస్సై లచ్చన్న మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది, నీల్వాయి ఎస్సై శ్యాం



పటేల్ మరియు సిబ్బంది కలిసి నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని బుయ్యారం గ్రామ సమీప అడవుల్లో బుధవారం సంయుక్త దాడులు నిర్వహించి,రహస్యంగా నిర్వహిస్తున్న గుడుంబా స్థావరాలను ధ్వంసం చేయడం జరిగింది. ఇంటి పరిసరాలలో గుడుంబా తయారీ బట్టి నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి ఐదు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
నేటి దినపత్రిక
గురువారం 28 నవంబర్ 2024

# కనువిప్పు కలిగించి, ఉద్యమ స్ఫూర్తిని నింపేందుకే దీక్షా దివస్

**మందమర్రి, నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్ర సాధన కోసం ఏం జరిగింది? ఏమేమి కోల్పోయాం ? ఎవరెలా పనిచేశారు?వంటి అంశాలను ప్రజలకు కనువిప్పు కలిగించి ఉద్యమ స్ఫూర్తిని నింపేల రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 29న



బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన దీక్షా దివస్ ను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్ అదేశాల మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రాణ త్యాగానికి వెనకాడకుండా చేపట్టిన దీక్షా రోజును పురస్కరించుకుని ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బుధవారం పట్టణ మార్కెట్ లోని టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జె రవీందర్ అధ్యక్షతన జరిగిన దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో చెన్నూరు నియోజవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేటి యువతకు నాటి ఉద్యమ తీరును తెలియజేసి వారిలో స్ఫూర్తి నింపేలా దీక్ష దివస్ నిర్వహించాలని, పార్టీ శ్రేణులంత తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సాగిన ప్రగతి ఇప్పుడు కనిపించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల అభివృద్ధిలో రాష్ట్రం పదేళ్లు వెనక్కి పోయిందని అన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తయ్యాక ప్రభుత్వ వైఫల్యాలపై ప్రత్యేక కార్యచరణతో పోరుబాట పట్టేలా బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీరుకు నిరసనగా దీక్షా దివస్ కార్యక్రమంతో మరో ఉద్యమం చేపట్టి, ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బీఆర్ఎస్ పార్టీ రూపకల్పన చేసిందని తెలిపారు. కెసిఆర్ ప్రజలకు అందించిన పాలన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమ తీరుతెన్నులు కళ్ళ ముందుండేలా దీక్షా దివస్ లో ఫోటో ప్రదర్శనతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జె రవీందర్, టీబీజీకేఎస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికల సంపత్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఓ రాజశేఖర్, సీనియర్ నాయకులు బండారు సూరిబాబు, తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేష్ , ఎండి అబ్బాస్, బర్ల సదానందం, మేడిపల్లి మల్లేష్, పల్లె నర్సింగ్, భూపెల్లి కనుకయ్య, కొండల్ రావు, చేకొండ శంకర్, శివ నాయక్, పుషల ఓదెలు, మొగురం శ్రీనివాస్, సాగర్ బాబు, పోషం, యూత్ నాయకులు బట్టు రాజ్ కుమార్, రామ్ సురేష్, అందే శ్రీకాంత్, బేతిమల్లేష్, చక్రపాణి, కుమార్, తిరుపతి, రమేష్, తొగరి వెంకన్న, మొగురం రాకేష్, లింగమూర్తి, పట్టణ సోషల్ మీడియా ఇంచార్జి సీపేల్లి సాగర్, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పసుపు పంటపై రైతులకు అవగాహన సదస్సు

**సోన్, నవంబర్ 27 సూర్య మేజర్ న్యూస్:**



మండలంలోని బొప్పారం గ్రామంలో గురువారం పసుపు పంట పై రైతులకు అవగాహన సదస్సు ఉంటుందని బుధవారం ఏవో వినోద్ కుమార్ తెలిపారు.బొప్పారం లోని గ్రామపంచాయతీ భవనం మీద మీటింగ్ హాల్లో పసుపు పరిశోధన కేంద్రం వారు ఆధునిక పద్ధతిలో పసుపు సాగు చేయడం, కోత అనంతరం యాజమాన్యం అనే విషయం మీద రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి సదస్సును మండలంలోని పసుపు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# గిరిజన యువత అన్నిరంగాల్లో రాణించాలి

**ఉట్నూర్ నవంబరు 27,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండలంలోని హస్నాపూర్ గ్రామంలో ఇటీవల వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతీ యువకులకు బుధవరం గ్రామస్తులు సమావేశమై ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ జాదవ్ ఉపేందర్ మాట్లాడుతూ.. యువత వచ్చిన అవకాశాలు అన్నింటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



అలాగే గిరిజన యువత ఉన్నతంగా చదివి తమ తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ అశోక్, నాయక్ రాథోడ్ సోరాజి, రాథోడ్ భిక్కు, పృధ్విరాజ్ గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

**- మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్**

**- ఎస్సీ వసతి గృహాన్ని తనిఖీ చేసిన మున్సిపల్ కమీషనర్**

**లక్షెట్టిపేట,నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా చూడాలని మున్సిపల్ కమీషనర్ కల్లెడ రాజశేఖర్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని దళిత అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర వసతి గృహాన్ని అయన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో పలు రకాల రిజిస్టర్స్ ను పరిశీలించారు. మొత్తం విద్యార్థులు, సిబ్బంది సంఖ్య గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, వసతి గృహాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగు తుందన్నారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై పలు రకాల డేటా తీసుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంబంధిత డేటాను ఆన్లైన్‌లో పొందు పరుస్తున్నట్లు ఆయన వివరించారు. వసతి గృహ విద్యార్థుల సంఖ్య, మెనూ ప్రకారం భోజనం, పరిశుభ్రత ఇతర వివరాలను పొందుపరుస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు వసతి గృహంలో స్టోర్ రూమ్‌లో సరుకులు,వంటగదితో పాటు బాత్ రూమ్ లను పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని వసతి గృహ సంక్షేమాధికారి రాజుకు సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై కూడా దృష్టి పెట్టి వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మందులు అందుబాటులో ఉన్నాయా? అని వార్డెన్ ను అడిగారు. ప్రభుత్వ ఆసుపత్రి మందులను మాత్రమే వాడాలని సూచించారు. అంటువ్యాధులు రాకుండా పరిశుభ్రత కోసం విద్యార్థులకు శానిటైజర్ లను కూడ అందుబాటులో ఉంచాలన్నారు. మెనూ పట్టిక పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలన్నారు. అనంతరం వసతి గృహ సంక్షేమాధికారి రాజు హాస్టల్ బయట పరిసరాల్లో మురికి కాల్వ, చెత్త తొలగింపుపై కమీషనర్ దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే మున్సిపల్ సిబ్బందితో ఆయా పరిసరాలను అప్పటికప్పుడు కమీషనర్ శుభ్రం చేయించారు. ఈ ఆకస్మిక తనిఖీలో మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్ వెంట మున్సిపల్ సిబ్బంది రాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



# నూతన సాంకేతికతతో లింగ నిర్ధారిత కృత్రిమ గర్భధారణ

**సోన్, నవంబర్ 27 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కడ్తాల్ గ్రామంలో బుధవారం నూతన సాంకేతికతతో లింగ నిర్ధారిత కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పశు వైద్యాధికారి ఓం ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సాంకేతికతతో తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో 90% కచ్చితత్వంతో, మేలు జాతి




ఆడదుడలను పుట్టించి పశుసంపదను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా, అమెరికా వ్యవసాయ శాఖలో కనుగొన్న ఈ నూతన సాంకేతికతను రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో 425/- సబ్సిడీ అందించి,250/- రైతు వాటాగా పాడి రైతులకు ఇస్తున్నామని అన్నారు. దీని ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని, పాడి రైతు ఆశించిన ఫలితం రాకపోతే డబ్బులు తిరిగి వాపస్ ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి బాలిక్ హైమద్, గోపాలమిత్ర సూపర్వైజర్ గోపాల్, గోపాల మిత్రలు భోజన్న, సురేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ క్రికెట్, ఫుట్ బాల్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

**రామకృష్ణాపూర్, నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దెరగడి 7 వార్డు జిఎంఆర్



టౌన్ షిప్ లో నిర్వాహకుడు గుర్రం శ్రీనివాస్ ఇంటి సమీపంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాక్స్ క్రికెట్, ఫుట్ బాల్ ట్రైనీ సెంటర్ ను ముఖ్య అతిథులుగా మందమర్రి సిఐ శశిధర్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు. హాజరై ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో సింగరేణి సివిల్ డివైఎస్ఈ శ్రీధర్, నిర్వాహకుడు గుర్రం శ్రీనివాస్, కౌన్సిలర్ పొలం సత్యం, కాంగ్రెస్ నాయకులు పల్లె రాజు, రఘునాథ్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అలుగుల సత్తయ్య, కాలని వాసులు పాల్గొన్నారు.

## కొత్త మండలాల ఏర్పాటులో ఎందుకు నిర్లక్ష్యం

**భైంసా టౌన్,నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజవర్గంలోని బెల్ తరోడా,మాలేగాం మండలాల ఏర్పాటులో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యులు డా. కిరణ్ కుమార్,విలాస్ గాదేవార్ లు ప్రశ్నించారు.బుధవారం భైంసాలో విలేఖరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ రెండు మండలాలను ఏర్పాటు చేస్తూ జీఓ జారి అయిందన్నారు.ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి ఎందుకు తీసుకెళ్లడం లేదో అర్థం కావడం లేదని పేర్కొన్నారు.ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజలు గుర్తు కు వస్తారా..? అధికారంలోకి వచ్చాక ప్రజలు గుర్తు రాకపోవడం బాధాకరమన్నారు. ఈ రెండు మండలాల ఏర్పాటులో అధికార పాలక వర్గాలు సైతం పట్టించుకున్న పాపానా పోలేదని విమర్శించారు. బెల్ తరోడా,మాలేగాం మండలాలు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విదంగా గత ఎన్నికల్లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ కుబీర్ మండలం పల్సి గ్రామాన్ని సైతం మండలం ఏర్పాటు చేయిస్తానని బాండ్ పేపర్ పై రాసి ఇచ్చిన హామీ మర్చిపోయారన్నారు. ఈ అంశాలను గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నించకపోయిన ఈ సారి జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనైనా ప్రస్తావించి ఏర్పాటు అయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. లేని యెడల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



స్ట్రక్చరల్ సమావేశాల వైపు

# గంపెడాశతో కార్మికుల చూపు

- కార్మికుల ఆశలు ఎంత మేరకు నెరవేరుస్తారో

**మందమర్రి, నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలో ఎన్నికల నిర్వహణను టీబీజీకేఎస్ అడ్డుకుంటుందని, తక్షణమే ఎన్నికలను నిర్వహించాలని ఏఐటీయూసీ యూనియన్ పట్టుబట్టి కోర్టుకు వెళ్లి మరి ఎన్నికల నిర్వహణలో ప్రధాన భూమిక పోషించింది. అందుకు అనుగుణంగానే యాజమాన్యం 2023 డిసెంబర్ లో నిర్వహించిన ఎన్నికలలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా, ఐఎన్టియుసి ప్రాతినిధ్య సంఘంగా గెలుపొందడం జరిగింది. నాలుగు సంవత్సరాల గుర్తింపు కావాలని పట్టుబట్టి దాదాపు పది నెలలు ఆలస్యంగా ఏఐటీయూసీ గుర్తింపు పత్రం తీసుకోవడం జరిగింది. గుర్తింపు పత్రం వచ్చిన తర్వాత దాదాపుగా గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి జరగని స్ట్రక్చర్ సమావేశాలు నేడు కొత్తగూడెంలో జరుగుతుండటంతో కార్మికులలో సర్వత్రా ఆసక్తి నెలకొంది

### అలవెన్స్ లపై ఆదాయపు పన్ను మాఫీ, సొంతింటి కలపై కార్మికుల ఎదురుచూపులు...

ఎన్నికల్లో ఏఐటియుసి పలు డిమాండ్లతో తమ మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగింది. అందులో మొదటి ప్రాధాన్యతగా కోలిండియాలో అలవెన్స్ లపై ఐటి మాఫీ చేయించి రిఫండ్ ఇప్పిస్తామని, సొంత ఇంటి పథకం కింద 250 గజాల స్థలం, 20 లక్షల వడ్డీ లేని రుణం లేని పక్షంలో ఎవరు నివసిస్తున్న క్వార్టర్ ను వారికే ఇప్పిస్తామని రెండవ డిమాండ్ గా వారి ప్రాధాన్యతలో పెట్టడం జరిగింది. ప్రతిపక్షంలో ఉండగా డిమాండ్ చేసిన ఏఐటీయూసీ నేడు గుర్తింపు సంఘం హోదాలో యాజమాన్యంలో ఎంత మేర ఒప్పిస్తారో వేచి చూడాలి. ఇప్పటికే ఆదాయపన్నుతో సతమవుతున్న కార్మికులు మరోవైపు సింగరేణి స్థలాలు, క్వాటర్లు అన్యాక్రాంతమవుతున్న వేళ ఈ డిమాండ్లపై అత్యంత ఆసక్తితో కార్మికులు ఎదురుచూస్తున్నారు.

### అపరిష్కృత సమస్యలెన్నో...

కార్మికులు దీర్ఘకాలికంగా ఎన్నో అపరిచిత సమస్యలతో సతమతం అవుతున్నారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో వచ్చిన ఎన్-1 స్లేడ్, పి హెచ్ డి విధానం రద్దు చేయించాలని, సెక్యూరిటీ షాంపిలింగ్ క్లారికల్ మైనింగ్ క్యాడర్ స్కీములను సవరించాలని, మారు పేరులతో ఇబ్బంది పడుతున్న కార్మికుల సమస్యను పరిష్కరించాలని, మహిళా కార్మికుల విశ్రాంతి గదిలో వాషింగ్ సౌకర్యాలతో పాటు నెలసరి లీవులు, మైనింగ్ స్టాఫ్ ట్రేడ్స్ మెన్స్ లకు కోల్ ఇండియా మాదిరి అలవెన్స్ లకై ఎదురుచూపులు, పదవి విరమణ పొందిన రోజే బెనిఫిట్స్ ఇచ్చే అంశంతో పాటు కార్మికులందరికీ నాణ్యమైన బూట కంపని బూట్లు, సమయానికి సీఎంపిఎఫ్ లోన్లలో అవినీతితో పాటు మెడికల్ అన్ ఫిట్ ల పైరవీలను తగ్గించాలని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా కుట్టూ కూలీ, వైద్య సదుపాయాలను పెంచాలని, ఇంటర్నల్ కార్మికులతో ప్రస్తుత ఖాళీలను నింపాలని, అలాగే పలు అపరిష్కృత సమస్యలతో సతమతమవుతున్న కార్మికులు పరిష్కారానికై గంపెడాశతో ఎదురుచూస్తున్నారు.

## సమగ్ర కుల గణ చైతన్య సదస్సు ముగింపు, కార్యక్రమం ను, విజయవంతం చేయాలి

**శ్రీరాంపూర్, నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

సమగ్ర కుల గణ చైతన్య సదస్సు ముగింపు సభను, నవంబర్ 29న ఉదయం 11 గంటలకు వైశ్య భవన్ మంచిర్యాలలో, జరగనున్నటువంటి, కార్యక్రమం ను విజయవంతం చేయాలని, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్, బుధవారం జరిగినటువంటి నస్పూర్ ప్రెస్ క్లబ్ సమావేశంలో,




అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడో బ్రిటిష్ కాలంలో దశాబ్దాల క్రితం, జరిగినటువంటి సమగ్ర కుల గణ కార్యక్రమము ఇంతవరకు జరగలేదు అన్నారు. దీనివలన వెనుకబడిన వర్గాలకు జరుగుతున్న అన్యాయం గురించి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీకి వివరించిన అనంతరం, వారు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఈ ఈ అంశాన్ని జోడించినారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో, బీసీలకు న్యాయబద్ధంగా దక్కాల్సిన, రాజకీయ, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు, వారికి దక్కాలని, ఈ కులగణ కార్యక్రమం ను, చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవంతం చేసి తద్వారా బీసీల ఐక్యత చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమల పెంపక ధార సంఘం ప్రెసిడెంట్ రాజన్న, సమ్ము రాజయ్య జైంట్ సెక్రెటరీ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, రవీందర్ బి జిల్లా జాయింట్ సెక్రెటరీ, రాజేశం గౌడ్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లును చెల్లించాలి కలెక్టర్ కు వినతి

**నేరడిగొండ నవంబర్27 సూర్య మేజర్ న్యూస్**

మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లు చెల్లించి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు లైవ్ అధ్యక్షులు జాదవ్ మహేందర్ కోరారు.బుధవారం రోజున మండలంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా పర్యటనలో భాగంగా పెండింగులో ఉన్న బిల్లు చెల్లించాలని వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు గ్రామ పంచాయతీ అమ్మ ఆదర్శ పాఠశాల భవనాలు సైడ్ డ్రెన్ సిసీ రోడ్ పలు అభివృద్ధి పనులు అప్పులు చేసి పనులు చేశాము,ఇప్పటి వరకు బిల్లులు అందకపోవడంతో పేద మధ్య తరగతి చెందినవారూ అప్పులపాలై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు సంవత్సరాల నుండి గ్రామపంచాయతీలో ఉన్న పాత పెండింగ్ బిల్లులను మాజీ సర్పంచ్ జీతలు వెంటనే చెల్లించి ఆదుకోవాలని జిల్లా లైవ్ అధ్యక్షులు మహేందర్ జాదవ్ అన్నారు.వినతిపత్రాన్ని అందించిన వారిలో గిరిజన లంబాడీల ఐక్యవేదిక బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ బానోత్ వసంతరావు రాథోడ్ కృష్ణ నాయక్ జాదవ్ రామ్ నాయక్ రఘునాథ్ తదితరులు ఉన్నారు.



విద్యార్థుల భవిష్యత్తుపై

## మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

పాఠశాలల, కళాశాలల విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నిషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, డ్రగ్ ఇన్స్పెక్టర్, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించేందుకు డ్రగ్ పీస్ సొసైటీని ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రజలు, విద్యార్థులకు మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.




మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగం నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్లబ్ ల ఏర్పాట్లు ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించాలని, విద్యాసంస్థలకు 200 మీటర్ల వ్యాసార్థంలో ఎలాంటి పొగాకు ఉత్పత్తులు, మాదకద్రవ్యాల విక్రయాలు జరుగకుండా పర్యవేక్షించాలని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, 47 జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలని, మాదకద్రవ్యాలు నియంత్రించడంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ ఆరోగ్య పథకం క్రింద ప్రత్యేక నంబర్ 14416 ఏర్పాటు చేయడం జరిగిందని, ఆరోగ్య సంబంధిత అంశాలపై సందేహాలు, సేవల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలో ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించాలని, జిల్లా సంక్షేమ అధికారిని నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, జిల్లాలోని అన్ని ప్రాంతాలలో ప్రజలకు తెలిసే విధంగా గోడప్రతులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, పోలీసు శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విద్యార్థులకు అవగాహన కల్పించడంలో తమ వంతు పాత్ర పోషించాలని, ప్రతి వారం చాలా చాలా లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలను వివరించాలని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100, హెల్ప్లైన్ టోల్ఫ్రీ నం. 14446 లలో సమాచారం అందించినట్లయితే తను చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు గెలిపిస్తే సేవకునిగా మారి గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతాను

**తానూర్,నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

రాబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో చాలా మంది యువత ఎన్నుకలలో పాల్గొని గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నారు.అందులో భాగంగానే తానూర్ మండలం ఝరి(బి)గ్రామ యువకుడు గైక్వాడ్ సాయినాథ్ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ అందరి మన్ననలను పొందుతున్నారు. అంతేకాకుండా గ్రామంలో నెలకొని ఉన్న ఏ



సమస్యనైనా సామాజిక మాధ్యమం ద్వారా సమాజానికి తెలియజేస్తూ వాటి పరిష్కారానికై అశేష కృషి చేస్తున్నారు. రాత్రి వేళల్లో గ్రామంలోని ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రిలోకి తీసుకెళ్లి వారి కుటుంబ సభ్యుని వలె యోగాక్షేమాలు తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా గైక్వాడ్ సాయినాథ్ మాట్లాడుతూ ప్రజలు అవకాశం ఇచ్చి తనను గ్రామ సర్పంచ్ గా గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానని,ప్రజలకు సేవకునిగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు.

## సింగరేణి బొగ్గుగని కార్మికుల పెన్షన్ పెంచాలి

### - రిటైర్డ్ కార్మిక సంఘం నాయకులు

**మందమర్రి, నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్.**

30-40 ఏళ్లుగా బొగ్గు బాయిలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన కార్మికులకు చెల్లిస్తున్న పెన్షన్ ను పెంచాలని రిటైర్డ్ కార్మిక సంఘం నాయకులు వాసాల శంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ యావత్ జీవితాన్ని బొగ్గు గనుల్లోనే మసి చేసుకొని రోగాల పాలైనప్పటికీ జీవిత చరమాంకంలో కనీసం మందుల కొనుగోలుకు సైతం



సాలినంత పింఛన్ వస్తలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల్లో 50% పెన్షన్ ఇవ్వడమే కాకుండా ప్రతి సంవత్సరం పెన్షన్లలో ఎంతో కొంత పెరుగుదల ఉంటుందని, బొగ్గు గనిలో పనిచేసి రిటైర్డ్ అయినా కార్మికులకు మాత్రం ఆ సౌకర్యం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో విధులు నిర్వహించి 2021 జులై తర్వాత రిటైర్డ్ అయిన కార్మికులకు 11వ వేజ్ బోర్డ్ ద్వారా చెల్లించవలసిన పెన్షన్ వెంటనే అమలు చేయాలని అన్నారు. గోదావరిఖని సీఎంపీఎఫ్ కార్యాలయం పరిధిలో ఐదువేల మంది రిటైర్డ్ కార్మికులు ఉన్నారని, కొత్త పెన్షన్ పొందక పాత పెన్షన్ ఇవ్వడం వలన అరకొర పెన్షన్ పొందుతున్న కార్మికులు అష్ట కష్టాలు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ సంస్థ అయిన అంబికా దర్బార్ బత్తి సంస్థలో 15 సంవత్సరాలు పని చేసిన కార్మికులకు 150 గజాల ఇల్లు స్థలాన్ని ఇస్తున్నారని అలాంటిది ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో 36 సంవత్సరాలు తమ రక్తాన్ని చెమటగా మార్చి నల్ల బంగారాన్ని బయటకు తీసుకువచ్చేందుకు కష్టపడ్డ రిటైర్డ్ కార్మికులకు రెండు గుంటల స్థలం కూడ లేదని, సింగరేణి సంస్థ నివాస గృహం అందచేయాలని డిమాండ్ చేశారు. బొగ్గు సంస్థలు ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ద్వారా వచ్చే మొత్తం అంతా అప్పులు కట్టుకోవడానికో, బిడ్డల పెళ్లిళ్లకో ఇంత జాగ కొనుక్కోవడానికో ఆవిరైపోతుందని నిరాశతో ఆవేదన చెందారు. ఆసరా పెన్షన్ కన్నా బాయి పనోళ్ల పెన్షన్ తక్కువగా వస్తోందని, విశ్రాంత ఉద్యోగుల సమస్యల గురించి యూనియన్ నాయకులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యూనియన్ నాయకులు చొరవ తీసుకొని రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో గెలిచిన యూనియన్ కార్యాలయల ఎదుట ధర్నాలు, ఆందోళనలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థలో మెడికల్ అన్ ఫిట్, సహజంగా రిటైర్డ్ అయిన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో నాయకులు శనిగారపు రాజేశం, దాసరి ఎల్లారం, అశోక్, రాజమొగిలి, ఈర్ల సర్జన్, నెల్లి వీరయ్య, గసిగంటి మల్లయ్య, బచ్చలి భీమయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాటేగాం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన డీఈవో

**భైంసా రూరల్,నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి ప్రత్యేక తరగతులను జిల్లా విద్యాధికారి రామారావు సందర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సమయం వృధా చేసుకోకుండా కష్టపడి చదివి మంచి జిపిఏ సాధించాలని ఆకాంక్షించారు.అలాగే ప్రతిరోజు పాఠశాలకు వచ్చి కొత్త విషయాలు నేర్చుకోవాలని



విద్యార్థులకు సూచించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.

## పత్తి సాగులో అధిక సాంద్రత పద్ధతి మేలు

### - కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ కోట శివకృష్ణ

**మందమర్రి, నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్.**

పత్తి సాగులో అధిక సాంద్రత పద్ధతి అవలంబించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు పొంది ఆర్థిక అభివృద్ధి సాధించగలుగుతారని కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కోట శివకృష్ణ రైతులకు సూచించారు. బుధవారం మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామంలో





ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి, జాతీయ ప్రత్తి పరిశోధన సంస్థ నాగపూర్ ఆధ్వర్యంలో పత్తిసాగు పై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగుచేస్తున్న రైతు క్షేత్రాన్ని పరిశోధన సంస్థ సభ్యులు పర్యటించి రైతు అనుభవాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ ప్రత్తి పరిశోధనా సంస్థ (సిఐసిఆర్) నాగపూర్ సంయుక్తంగా జాతీయ ఆహార భద్రత మిషన్ క్రింద ఉత్తమ పద్ధతుల ద్వారా ప్రత్తి ఉత్పాదకతను పెంచేలా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 425 ఎకరాల రైతు క్షేత్రాలలో ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా మండల పరిధిలోని పొన్నారం గ్రామంలో రైతు సాగు చేసిన పత్తి క్షేత్రాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. అధిక సాంద్రత ప్రతి సాగులో పెట్టుబడి తక్కువగా ఉండి దిగుబడి అధికంగా ఉంటుందని అన్నారు. లింగాకర్షక బుట్టలు జిగురు అట్టలు దీపపు ఎరవాడే విధానాలను రైతులకు వివరించి, ప్రతి ఒక్కరు ఈ సాగుపై అవగాహన పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం శాస్త్రవేత్త డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ అధిక సాంద్రత ప్రత్తి సాగు ప్రాముఖ్యత గురించి, నేలల రకాలు, విత్తన ఎంపిక, సమగ్ర కలుపు, పోషక, చీడపీడల యాజమాన్యంపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అంతేగాక అధిక సాంద్రత ప్రతిసాగు చేపట్టిన రైతు అనుభవాలను, సాగులో తలెత్తిన సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కార మార్గాలు వెల్లడించారు. పత్తి తీత అనంతరం పత్తి కట్టెలను కాల్చకుండా కాటన్ శెడ్డర్ చేసుకొని అదే నెలలో కలియ దున్నితే నేల సారం పెరగడమే కాకుండా గులాబీ రంగు పురుగు ఉధృతిని నివారించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద సీడ్స్ కంపనీ సీనియర్ మార్కెటింగ్ అధికారి అశోక్ మాట్లాడుతూ ప్లాటినం పత్తి తీయడంలో చాలా సులువుగా ఉంటుందని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందవచ్చని తద్వారా రైతులు అధిక లాభాలు పొందుతారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి శాస్త్రవేత్తలు డాక్టర్ తిరుపతి, వేద సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ మార్కెటింగ్ అధికారి అశోక్, కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి యంగ్ ప్రొఫెషనల్స్ డాక్టర్ ప్రియాంక, శైలజ, అనిల్, విత్తన కంపనీ ప్రతినిధులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో నష్టపోయిన ల్యాండ్రీ షాప్ యజమానికి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి

**భైంసా టౌన్,నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని పాత సినిమా టాకీస్ వద్ద గల సాయి లాండ్రీ షాప్ లో కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో విలువైన చీరలు,బట్టలు,ఫర్నిచర్ దగ్ధమయ్యాయి.ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకట పోశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి తక్షణమే బాధితునికి ఆర్థిక సహాయం అందే విధంగా కృషి చేయాలని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రజక జాతికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, విశాల్ తదితరుల పాల్గొన్నారు.



## మత్తుకు యువత జీవితం చిత్తు

### -మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**కుబీర్,నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలం పల్సి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వారు విద్యార్థులకు "మత్తుకు యువత జీవితం చిత్తు"అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్తర తెలంగాణ ఇన్చార్జి చైర్మన్ డాక్టర్ సావ పండరి మాట్లాడుతూ యువత మత్తు పానీయాలకు బానిసలు అవుతున్నారని,తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేస్తున్నారని,సిగరెట్,గంజాయి,గుట్కా,తంబాకు,వైన్, కొకైన్,వైట్నర్



వంటి లేనిపోని వ్యసనాలకు ఆసక్తి చూపి ఆత్మహత్యలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చుతున్నారని కావున మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు.అనంతరం"మాదక ద్రవ్యాల నిర్మూలన"అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా ప్రథమ బహుమతి ఇ.పల్లవి(9వ తరగతి),ద్వితీయ బహుమతి ఎస్.కె ఆఫ్రిన్(8వ తరగతి),తృతీయ బహుమతి జి.నికిత(10వ తరగతి) గెలుచుకున్నారు.అంతేకాకుండా వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులుగా పెన్నులు అందించారు. ఈ సందర్భంగా భైంసా మండలం మాటేగా గ్రామ మాజీ సర్పంచ్ బి.లక్ష్మణ్ రావు పటేల్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతుల సురేష్ మాట్లాడుతూ తమ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించిన సోషల్ జస్టిస్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిర్మల్ జిల్లా డైరెక్టర్ ఠాగూర్ దత్తు సింగ్, గ్రామ నాయకులు పల్సి రాములు,బిద్రెల్లి శంకర్,పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, రాజశేఖర్,ఎర్రన్న,సాయికుమార్,మధుసూదన్,ఎల్లన్న, లింగన్న,సంజీవ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా అబ్దుల్ అజీజ్

**శ్రీరాంపూర్, నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి, నాయకులు కదారి అనంతరెడ్డి రెడ్డి. రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నస్పూర్ లోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో నూతన కమిటీని ఏర్పాటు చేసినారు. ఇందులో ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా అబ్దుల్ అజీజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షుడిగా రేగళ్ల ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా శ్యాంసుందర్ రెడ్డి ,కోశాధికారిగా రామకృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షుడుగా బత్తిని దేవన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీగా విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లు గా ప్రమోద్, శ్రీధర్ రెడ్డి, జోబిన్, ప్రెస్ ఇంచార్జ్ గా అంబాల రాజ్ కుమార్, పబ్లిసిటీ ఇన్చార్జిగా కాజా కమ్రుద్దీన్, ఉమెన్ ఇన్చార్జిగా రజిని, జాయింట్ సెక్రటరీ ల గా సన్నీ, మణికంఠ, సుఫాయిన్, రవీందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ప్రైవేట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ అధ్యక్షుడు మైదం రామకృష్ణ, కార్యదర్శి పూట్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు అమన్ ప్రసాద్, కోశాధికారి అంబాల రాజకుమార్. మంచిర్యాల్ అధ్యక్షుడు జుల్ఫికర్, కార్యదర్శి కుమార్, కోశాధికారి, మమత వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి యువజన సంఘాల కలెక్టరేట్ ముట్టడి

### - అడ్డుకున్న పోలీసులు వద్ద ఉద్రిక్తత - శైలజ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ - జిల్లా కలెక్టర్ తో విద్యార్థి యువజన సంఘాల నాయకుల చర్చలు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి,యువజన,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. అనంతరం విద్యార్థులు ర్యాలీతో జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేశారు. కలెక్టరేట్‌లో దూసుకొచ్చేందుకు విద్యార్థులు



ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.పోలీసులు అడ్డుకోవడంతో విద్యార్థులు,సంఘాల నాయకులు కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా విద్యార్థి,యువజన,ప్రజా సంఘాల నాయకులు ఆత్మకూరు చిరంజీవి, దుర్గం దినకర్,కార్తీక్, ప్రణయ్,తిరుపతి,సాయి,మొర్లె శ్రీకాంత్, షిండే రాజ్ కుమార్,కొట్రంగి సాగర్,మారుతి,నైతం రాజు, మాలాశ్రీలు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యంతోనే విద్యార్థిని ప్రాణం పోయిందని ఆరోపించారు. శైలజ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు మూడు గంటల పాటు జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. జిల్లా కలెక్టర్ రావాలంటు పట్టు పట్టారు. డీఎస్పీ కరుణాకర్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులకు కలెక్టర్ సమావేశం మందిరం జిల్లా కలెక్టర్‌తో చర్చలు జరిపించారు. అనంతరం విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ శైలజ కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, కుటుంబంలో ఒకరికి కాంట్రాక్ట్ చేసి ఉద్యోగం ఇవ్వనున్నట్లు, శైలజ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించే విషయంలో ప్రభుత్వంతో మాట్లాడుతానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారన్నారు. డిటిడిఓకు సరెండర్ విషయంలో ఆ శాఖ సెక్రెటరీతో మాట్లాడి చర్యలు తీసుకునే విధంగా చూస్తానని హామీ ఇచ్చారన్నారు. శైలజ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ న్యాయ దినోత్సవం

**భైంసా టౌన్,నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గోపాల్ రావ్ పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో"జాతీయ న్యాయ దినోత్సవం"కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక,ఆర్థిక, రాజకీయ,న్యాయాన్ని అందరికీఅందించడమని,భారత రాజ్యాంగానికి ఎంతో విశిష్టత ఉందని పరిపాలన అంశాలు కాకుండా స్వేచ్ఛ, సమానత్వం,ఆర్థిక బేధాలు,వివక్ష లేకుండా 1949వ సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించినదని తెలిపారు.ప్రతి పౌరుడికి రాజ్యాంగం విలువలపై అవగాహన కల్పించవలసిన ఆవశ్యకతను తెలియజేస్తూ రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, ప్రజాస్వామ్యం జాతీయ సమైక్యత సూత్రాలను పటిష్టం చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పరిషత్ కు చేసిన కృషిని స్మరిస్తూ న్యాయాన్ని కాపాడుతామని న్యాయవాదులు,పౌరులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.రాజు,డా.జాదవ్,ఓం ప్రకాష్,అధ్యాపకులు డా.రఘునాథ్, డా.పవన్ కుమార్, డా.రవికుమార్,డా.పీజీ రెడ్డి,డా. గుంత సుధాకర్, డా.శంకర్, డా. సంతోష్‌కుమార్ ,డా.నహేదా, డా.కల్పన,రామ్మోహన్, ప్రవీణ్ లాల్,ఇతర అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ చేత ప్రతిజ్ఞను చేయడం జరిగింది.



## మంత్రి సీతక్క చొరవతో సమస్య పరిష్కారం

### - నిర్మల్ ఎస్పీ డా.జి.జానకీ షర్మిల

**నిర్మల్ నవంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

ఎంత పెద్ద సమస్య అయినా సంయమనం పాటిస్తే పరిష్కరించుకోవచ్చని, ఆవేశాలకు పోతే నష్టం తప్ప ఎలాంటి లాభం ఉండదని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీషర్మిల పేర్కొన్నారు. దిలావర్పూర్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం, రైతులు ప్రజలకు అనుకూలంగా ఆదేశాలు జారీ చేయడం హర్షనీయమని తెలిపారు. ఈ సమస్య పరిష్కరించడంలో మంత్రి సీతక్క చాలా చొరవ తీసుకోవటం వల్ల సమస్యకు పరిష్కారం లభించింది. బాధిత రైతులు,యువకులు,మహిళలు,గ్రామస్తులు



విద్రోహకారులకు అవకాశం ఇవ్వకుండా,ఎప్పుడు కూడా తమ సమస్యను సానుకూలంగా పరిష్కరించుకునేందుకే మొగ్గు చూపాలని సూచించారు. దిలావర్‌పూర్ ఘటనలో పోలీసు శాఖ పూర్తి సంయమనం పాటించిందని స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి తన వాహనంలోనే ఘెరావ్ చేయడంతో ఆర్డీవో రత్న కళ్యాణి అస్వస్థతకు గురయ్యారని, ఈ నేపథ్యంలోనే రోప్ పార్టీతో వెళ్లి, ఆర్డీవోను బయటకు తీసుకొచ్చి ఆసుపత్రికి పంపించామని వివరించారు. ఈ క్రమంలో కొంతమంది ఆర్డీవో వాహనాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారని,వారి ప్రయత్నాన్ని నిలువరించామని చెప్పారు. మంగళవారం ఉదయం నుంచి పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరించిందని చెప్పారు. 61వ జాతీయ రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా సిర్గాపూర్, నర్సాపూర్,కల్లూరు తదితర చోట్ల ట్రాఫిక్ మళ్లింపులను చేపట్టామన్నారు.బుధవారం కూడా పోలీసు శాఖ శాంతియుతంగా వ్యవహరించిందన్నారు. పరిస్థితులు చేయి దాటి పోకుండా ఉండేందుకే కొంతమందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. గ్రామస్తులు పోలీసులపై రాళ్లు విసిరినప్పటికీ లాఠీచార్జి చేయకుండా శాంతియుతంగానే సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లామని స్పష్టం చేశారు.దిలావర్పూర్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి, రైతులు, సమీప గ్రామాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఫ్యాక్టరీ పనులను ఆపివేస్తామని ప్రకటించడం హర్షనీయమని ఎస్పీ జానకీషర్మిల పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆయా గ్రామాల ప్రజలు సంయమనం పాటించి, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఆమె కోరారు.ప్రస్తుతం పరిస్థితులు ప్రశాంతంగా ఉన్నది కాబట్టి ఎవరూ ఏ రకమైన అసత్య వదంతులను నమ్మి చట్ట వ్యతిరేక చర్యలు చేయవద్దని ఎస్పీ గ్రామస్తులకు విన్నవించారు

## సోనాలలో మాలల సింహ గర్జనపోస్టర్ల విడుదల

**బోథ్, నవంబర్27,సూర్య మేజర్ న్యూస్**

డిసెంబరు1నాడు హైదరాబాద్‌లో జరగబోయే మాలల సింహగర్జన మహాసభ కార్యక్రమానికి మాలలు మాలలో ఉపకులాలు అందరూ ఏకమై సభను విజయవంతం చేయడానికి ప్రతి గ్రామంలో తిరుగుతూ మాల,మహార్ లను చైతన్యం చేస్తూ మాలల సింహగర్జన పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోథ్ మండల మాలల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలక రాజు, జిల్లా కమిటీ బొబ్బిలి సుధాకర్, ఉపాధ్యక్షులు బుర్గుల సందీప్ ప్రధాన కార్యదర్శి మొరుగు ప్రభాకర్ కోశాధికారి బోడ లక్ష్మణ్ జాయింట్ సెక్రటరీ మునేశ్వర్ సోమన్న సురేందర్ ఊశన్న అధ్యక్షులు బుర్గులస్వామి ఉపాధ్యక్షులు సర్పెసంతోష్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బత్తుల ప్రవీణ్ మహార్ సంక్షేమ సంఘం అధ్యక్షులు భీమ్రావు పాటిల్ బొంగరాల మల్లయ్య మాజీ అధ్యక్షులు బత్తుల రమేష్ మల్లేష్ మహేశ్వర్ మొరుగు మహేష్ మునేశ్వర్ దేవి దాస్ బత్తుల పెద్ద రాము పాటీల్ పెద్ద లక్ష్మణ్, ప్రవీణ్ భూషణ్ తోపాటు పొచ్చేర, కొట మాల కమిటీలు పాల్గొనడం జరిగింది.



## జిల్లాలో కుష్టు వ్యాధి వ్యాప్తిని నిరోధించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**



జిల్లాలో కుష్టు వ్యాధి వ్యాప్తిని నిర్మూలించేందుకు అధికారులకు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కాగజ్ నగర్ డివిజన్ పరిధిలో గల లోనవెల్లిలో కొన్ని కేసులను గుర్తించడం జరిగిందని, దిశ, అంగన్ వాడి కార్యకర్తలు తమ పరిధిలో ప్రజలకు కుష్టు వ్యాధి నియంత్రణపై అవగాహన కల్పించాలని, శరీరంపై మచ్చలు కనిపించిన వెంటనే చికిత్స చేసుకునే విధంగా తెలియజేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలలో విద్యార్థులకు వివరించాలని, గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ సెక్రటరీల ద్వారా డిసెంబర్ 2 నుండి 15 తేదీ వరకు 15 రోజులపాటు ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని, దహేగాం, కౌటాల, లోనవెల్లి గ్రామాలలో 102 కేసులు గుర్తించడం జరిగిందని నియంత్రణ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గిరిజన గ్రామాలలో గిరిజనుల రక్త నమూనాలు సేకరించి సికిల్ సెల్ పరీక్ష నిర్వహించి నివేదికలు అందించాలని తెలిపారు. జిల్లాలో 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఈ నెల 29 నుండి 3 రోజుల పాటు ఫైలేరియా వ్యాప్తి నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, కుష్టి వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నుండి సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చని, ముఖ్యంగా చర్మానికి, నరాలకు సోకుతుందని, వ్యాధి లక్షణాలు బహిర్గతం కావడానికి సగటున 3 నుండి 5 సంవత్సరాల సమయం పడుతుందని తెలిపారు. ఈ వ్యాధి ఎం. డి. టి. చికిత్సతో 6 నెలల నుండి 12 నెలలో పూర్తిగా నయం అవుతుందని, ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స అందించినట్లయితే విలువైన ఫలితాలు ఉంటాయని తెలిపారు. జిల్లాలో కుష్టు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు.

## మండల కలను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం

**బోథ్, నవంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

సోనాల మండల కలను నెరవేర్చినటువంటి సీఎం రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి అదిలాబాద్ ఇన్చార్జి మినిస్టర్ సీతక్క, బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్, ఎ.ఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ఆధ్వర్యంలో సోనాల మండల కాంగ్రెస్ కమిటీ పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచడం జరిగింది.ఈ సందర్భంగా టీపీసీసీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల మాట్లాడుతు నాడు సోనాల మండలం కోసం 80 రోజులు నిరాహార దీక్ష చేసి ప్రతి ఒక్కరు కొట్లాడి సోనాల మండల గెజిట్‌ను సాధించారని సోనాల మండల ప్రజల కోరిక మేరకు కార్యాలయాలు ఏర్పాటుకై కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి సీతక్క ఆడే గజేందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ఇది ఏ ఒక్కరి విజయం కాదని సోనాల మండల ప్రజల విజయమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సోనాల పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్ , బీసీ సెల్ అసెంబ్లీ అధ్యక్షులు భోజన్న,నల్ల విజయ భాస్కర్ రెడ్డి గాజుల పోతన్న , కసిరే పోతన్న,పోశెట్టి హరీసింగ్ గంగారెడ్డి,పవన్, బలిరాం , అంకుష్ , ముండే శ్రీధర్ , రాజేష్, శ్రీనివాస్,సుదర్శన్,అమృత రావు ,ప్రకాష్, తులసి రామ్ , మహిళా నాయకురాల్లు అనిత, రాధా, తదితరులు పాల్గొన్నారు.

